**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   బుధవారం 31 జులై 2024   పేజీలు : 4 వెల : 2.00


## బుద్ధి మార్చుకోని పాకిస్తాన్...




**మన వార్త** పరువు లేదు.. పరపతి అసలే లేదు. రోజురోజుకు పరిస్థితి దిగజారుతోంది. తినేందుకు తిండే దిక్కు లేదు. అయినా పాకిస్థాన్ టార్గెట్ భారత్ ఒక్కటే.దేశం అభివృద్ధి చెందాలని పాలకులు కోరుకోరు. ప్రజల్లో మార్పు రాదు. ఉగ్రవాద చర్యలతో మంట కాగడమే పాక్‌కు అలవాటైపోయింది. భారత్ సహనం, శాంతి మంత్రం చేతగాని తనంగా చూస్తోన్న దాయాది దేశం.. కవ్వింపులు, కుట్రలతో మనకు గోతులు తీసే ప్రయత్నం చేస్తోంది. కశ్మీర్‌లో వరుస టెర్రర్ యాక్టివిటీస్ చేస్తూ.. మనకు కంటిమీద కునుకు లేకుండా చేసే ఎత్తులు వేస్తోంది. ఈ ప్రాసెస్‌లోనే మరోసారి భారత నిఘా వ్యవస్థకు పాక్ దిగజారుడు చర్యలు తెలిశాయి.భారత్‌కు మరో రూపంలో పరీక్ష కొన్నాళ్లుగా కశ్మీర్‌లో టెర్రర్ యాక్టివిటీ విపరీతంగా పెరిగిపోయింది. 370 ఆర్టికల్ రద్దు తర్వాత పరిస్థితులు చక్కబడ్డాయనుకున్న భారత్‌కు మరో రూపంలో పరీక్ష పెడుతోంది పాక్. ప్రతీవారం రోజుల్లో రెండు, మూడు మేజర్ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. దీనికి కారణం పాక్ సైన్యం కవ్వింపులు, కుట్రలే అని తేలిపోయింది. నిఘావర్గాల అంచనాలు నిజమయ్యాయి. అంతా బానే ఉన్నా ఎక్కడో తేడా కొడుతుందని భావించిన బలగాలు.. అసలు విషయం తెలుసుకునేందుకు నెలల తరబడి ప్రయత్నించాయి. వరుసగా ఉగ్రదాడులు, జవాన్లపై కాల్పులు, ఉన్నతస్థాయి అధికారుల టార్గెట్‌గా.. పాక్ సీక్రెట్ టీమ్ దాడి చేస్తున్నట్లుగా అనుమానిస్తోంది భారత సైన్యం.కుప్వారా ఉగ్రదాడిలో కీలక విషయాలు...ఈ మధ్యే భారత భూభాగంలోకి చొరబడేందుకు జరిగిన ప్రయత్నాలను మన సైన్యం తరిమికొట్టింది. జమ్మూకశ్మీర్ కుప్వారాలో ఓ ఉగ్రదాడిపై కీలక విషయాలు బయటపెట్టింది భారత ఆర్మీ. కుప్వారాలో దాడి చేసింది.. పాకిస్థాన్ ఆర్మీకి చెందిన బోర్డర్ యాక్షన్ టీమేనని స్పష్టం చేసింది. ఈ అటాక్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఒకరు చనిపోగా, ఇద్దరు గాయపడ్డారు. ఉత్తర కశ్మీర్‌లోని మచల్ సెక్టార్‌లో పాకిస్థాన్ ఆర్మీకి చెందిన బోర్డర్ యాక్షన్ టీమ్ చేసిన దాడిని భారత సైన్యం తిప్పికొట్టింది. పాక్ ఆర్మీకి చెందిన బోర్డర్ యాక్షన్ టీమ్.. ఉగ్రవాదులు భారత భూభాగంలోకి చొరబడటానికి సాయం చేస్తోంది. మచల్ సెక్టార్‌లోని కుంకడి ఫార్వర్డ్ పోస్ట్ వైపు వెళ్తున్నవారిని భారత భద్రతా దళాలు పసిగట్టాయి. వారిని ప్రశ్నించేలోపే.. పాక్ ఆర్మీకి చెందిన బ్యాట్ స్క్వాడ్ కాల్పులు జరిపి వెనక్కి పరుగులు తీసింది. అలర్ట్ అయిన భారత సైన్యం ఎదురుకాల్పులు జరిపింది. దాదాపు మూడు గంటల పాటు ఫైరింగ్ జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు భారత జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు.అయితే ఈ ఒక్క ఘటనే కాదు.. ఈ మధ్య ఉగ్రవాద చొరబాట్లు బాగా పెరిగిపోయాయి. టైట్ సెక్యూరిటీ పెట్టినా, నిఘా వ్యవస్థను పటిష్టం చేసినా, స్థానికంగా ఇన్‌ఫార్మర్ వ్యవస్థ పనిచేస్తున్నా.. ఉగ్రవాద చర్యలు పెరగడంపై భారత్ బలగాలకు అంతు చిక్కలేదు. ఎక్కడో ఫెయిల్ అవుతున్నామని అనుకున్నా.. శత్రువు ఏ రూపంలో ఎవరి రూపంలో వస్తున్నాడో తెలుసునేందుకు టైమ్ పట్టింది. పాక్ డైరెక్టుగానే టెర్రర్ యాక్టివిటీస్‌ను ప్రోత్సహిస్తుందనేది తెలిసిన విషయమే అయినా.. అది మరోసారి ప్రూవ్ అయింది.పాకిస్థాన్ సైన్యంలా పైకికవరింగ్ ఇస్తూ..పాక్ భద్రతా బలగాలు డైరెక్టుగానే భారత్‌పై పోరాడుతున్నాయి. ఉగ్రవాద కవ్వింపులు ఎలాగూ ఉంటూనే ఉంటాయి. అటు పాక్ సైనికులు, ఉగ్రవాదులు కలిసి ఉండే టీమే.. బోర్డర్ యాక్షన్ టీమ్. దీని కుట్రలకు లెక్కే లేదు. అచ్చం పాకిస్థాన్ సైన్యంలా పైకికవరింగ్ ఇస్తుంది. గుట్టు చప్పుడు కాకుండా.. నిఘాకు చిక్కకుండా భారత్ సైన్యంపై కాల్పులు జరిపి ప్రాణాలు బలి తీసుకోవడం వాళ్లకు మానసిక ఆనందం అయిపోయింది. ఈ కుట్రలను పసిగట్టిన భారత్ సైన్యం కౌంటర్ ఆపరేషన్ స్టార్ట్ చేసింది. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా.. బార్డర్ వెంట నిఘాను స్ట్రాంగ్ చేసి.. ఉగ్రమూకలకు కళ్లెం వేసే ప్రయత్నాలు చేస్తోంది భారత సైన్యం.

## రుణమాఫీ దేశ చరిత్రలోనే కొత్త రికార్డు




**మన వార్త** తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ రెండో విడత నిధులను విడుదల చేసింది. లక్షన్నరలోపు రుణం ఉన్న 6.40 లక్షల రైతులకు మాఫీ చేసింది, అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతుల ఖాతాల్లో మనీ జమ చేయించారు సీఎం రేవంత్ రెడ్డి.ఈ సందర్భంగా ఆగస్ట్ నెలలోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనీ ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలోని రైతులందరూ రుణ విముక్తులయ్యారని, రెండు లక్షల రుణ భారం తీరి, నిజమైన స్వేచ్ఛను పొందుతారని అన్నారు. ఈ జులై, ఆగస్ట్ నెలలు దేశ చరిత్రలోనే లిఖించదగ్గ నెలలని అభివర్ణించారు. 12 రోజుల్లోనే రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పట్టిందని సీఎం రేవంత్ అన్నారు. రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరనీ, తమ ప్రభుత్వ ప్రణాళికలను ఎవరూ ప్రశ్నించలేరని సవాలు విసిరారు. ఏకకాలంలో రూ.31 వేల కోట్లు కేటాయించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, దేశ చరిత్రలోనే కొత్త రికార్డు సృష్టించిందని అన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటివరకూ ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని అన్నారు. సాధారణంగా ఎన్నికలు వచ్చినప్పుడే కొన్ని పార్టీల నేతలకు రైతులు గుర్తుకు వస్తారని సీఎం అన్నారు. ఇప్పుడేం ఎన్నికల్లేవని, ఓట్లు లేవని.. రాజకీయ ప్రయోజనాలు కాదు.. తమకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వాటిని వెంటనే తొలగించండి



**మన వార్త** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రస్తావించిన ఓ చెట్టు ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ చెట్టు చాలా డేంజర్ వెంటనే తొలగించాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.దీంతో అందరూ ఈ చెట్టు గురించి చర్చించుకుంటున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కాకినాడ కలెక్టరేట్‌లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కోనో కార్పస్ (ఏడాకుల) చెట్ల గురించి పవన్ దగ్గర ప్రస్తావించారు.. అటవీ శాఖ సమీక్షలో ఈ అంశంపై వివరించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వాటిని వెంటనే తొలగించాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.కాకినాడ జిల్లా వ్యాప్తంగా 35 వేలకు పైగా ఈ కోనో కార్పస్ చెట్లు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. డిప్యూటీ సీఎం ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, అటవీశాఖ అధికారులు ఈ తొలగింపు ప్రక్రియను చేపట్టారు.మరోవైపు కోనో కార్పస్ చెట్లు హానికరం అని తెలిసి వాటినివెంటనే తొలగించాలని పవన్ కళ్యాణ్ ఇటీవల ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వాటిని వెంటనే తీసివేయాలని కాకినాడజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పవన్ ఆదేశాలతో అధికారులు కోనో కార్పస్ చెట్ల తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు.జిల్లా వ్యాప్తంగా 35 వేలకు పైగా ఈ జాతి చెట్లు ఉన్నాయి.అనంతరం నగరంలోని చెట్లను నరికివేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహన్ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అటవీశాఖ అధికారులను ఆదేశించారు.కోనోకార్పస్ చెట్ల దుష్ప్రభావాలపై పర్యావరణవేత్తలు మరియు సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేసిన తర్వాత ఈ అభివృద్ధి జరిగింది. అనేక దుష్ప్రభావాలు ఉంటాయంటున్నారు. అందుకే స్పందించి కోనో కార్పస్ మొక్కలు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకే కాకినాడలో కూడా ఈ చెట్లను తొలగించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## సీజనల్ వ్యాధులతో హాస్పిటల్స్ అన్ని కిటకిట...




**మన వార్త** తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారడంతో వ్యాధులు కూడా విజృంభిస్తున్నాయి. అనేక మంది విషజ్వరాలతో బాధపడుతున్నారు. టైఫాయిడ్, డెంగీ వంటి రోగాలతో ఇబ్బంది పడుతున్నారు.హైదరాబాద్ నగరంలో ఎక్కువ మంది జ్వరపీడితులున్నారని గుర్తించారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. కొన్ని ఆసుపత్రుల్లో బెడ్స్ దొరకక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి, నిలోఫర్ లోని చిల్డ్రన్స్ ఆసుపత్రి, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో అధిక సంఖ్యలో రోగులు వస్తున్నారు. ఎక్కువ మంది జ్వరం, ఒళ్లునొప్పులు, దగ్గు వంటి లక్షణాలతో వస్తున్నారని వైద్యులు చెబుతున్నారు.డెంగీ కేసులు...హైదరాబాద్ నగరంలో డెంగీ కేసులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయి. కొద్ది రోజుల క్రితం మూసాపేటలో ఒక చిన్నారి డెంగీతో మరణించడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమయింది. దోమల కారణంగా డెంగీ వంటి వ్యాధులు వ్యాప్తిచెందుతుండటంతో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని మురికి వాడల్లో ఎక్కువగా ఫాగింగ్ చేయాలని నిర్ణయించారు. వేగంగా వ్యాధులు వ్యాప్తి చెందుతుండటంతో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. జ్వరం కనిపిస్తే ఎంత మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని వైద్యులు చెబుతున్నారు. సీజనల్ వ్యాధులు...డెంగీతో పాటు టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు కూడా ప్రబలే అవకాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో వందల సంఖ్యలో కేసులు నమోదయినట్లు వైద్యులు చెబుతున్నారు. గాంధీ ఆసుపత్రికి రోజుకు కనీసం పదికేసులు ఇలాంటివి వస్తున్నాయని వైద్యులు తెలిపారు. ప్రధానంగా చిన్నారులు ఈ వ్యాధుల బారినపడి ఆసుపత్రుల్లో చేరుతున్నారంటున్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రే కాదు ప్రయివేటు ఆసుపత్రులను కూడా ఎక్కువ మంది ఆశ్రయిస్తుండటంతో అధికారికంగా లెక్కలు తెలియడం లేదు. ఏమాత్రం తేడా వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలని నిర్లక్ష్యం చేయవద్దని కోరుతున్నారు.

## సొంతగూటికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే...



**మన వార్త** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు భారీ షాక్ తగిలింది.ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన మనసు మార్చుకున్నారు. మళ్లీ సొంతగూటికి చేరుకున్నారు గద్వాల ఎమ్మెల్యే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అసెంబ్లీలో కలిసి గులాబీ పార్టీలో కొనసాగుతానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక కేటీఆర్‌ను కలిసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ఏడాది జులై 6వ తేదీన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి పాల్గొన్నారు. అయితే ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రధాన కారణం అని జూపల్లి కృష్ణారావు అని వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే.

# ప్రజలకు ఇబ్బందికరంగా మారిన రోడ్లు



**–బోయిన్‌పల్లి మండల సిపిఎం శాఖ విజ్ఞప్తి**

**వేములవాడ, జూలై 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
బోయిన్‌పల్లి మండలంలోని గ్రామాల వారీగా రోడ్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైన నేపథ్యంలో, ఈ ప్రాంతం నుంచి నిత్యం పరిమితికి మించిన ఓవర్లోడుతో గ్రానైట్ లారీలు నడవడం ఒక ఎత్తు అయితే, వర్షాభావం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింటున్నాయి, బోయిన్‌పల్లి మండలం దేశాయ్ పల్లి నుంచి కొదురుపాక కు వెళ్లే వరద కాలువ బ్రిడ్జి సమీపాన రోడ్డు పూర్తిగా పాడైపోయింది.ప్రతిరోజు ఈ రహదారి వెంబడే వాహనదారులు వెళ్తున్న క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి దాపురించింది. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. బోయిన్‌పల్లి అధికార యంత్రాంగం రోడ్ల భవనాల శాఖ అధికారులు పూర్తి నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గౌరవనీయులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ రోడ్లమీద దృష్టికరించి మరమ్మత్తులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని బోయిన్‌పల్లి మండల ప్రజల పక్షాన మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది,సిపిఎం మండల శాఖ తరపున పత్రిక ముఖంగా గురజాల శ్రీధర్, ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

## హాస్టల్ సమస్యల పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విఫలం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 30( మన వార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల భారత విద్యార్థి సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీమాట్లాడుతూ మార్పు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 230 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని దీనికి కారణం ఉన్నంత అధికారుల పర్యవేక్షణ లోపమే అని అన్నారు ముఖ్యంగా సంక్షేమ హాస్టల్లో గదులు లేక ప్రహరీ గోడలు మరుగుదొడ్లు సరిపోక అనేక సమస్యలతో విద్యార్థుల అవస్థలు పడుతుంటే అధికారులు పట్టించు కోవడం లేదని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలనివంశీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షాన అఖిల భారత విద్యార్థి సమైక్య ప్రత్యక్ష విద్యార్థి ఉద్యమాలకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సాయికుమార్ రామ్ చరణ్ పునీత్ కుమార్ హేమంత్ నాయక్ తదితరుల పాల్గొన్నారు

## వేములవాడ రాజన్న కు అగ్గిపెట్టే లో ఇమిడే చీర బహుమానం..



**వేములవాడ, జూలై 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
సిరిసిల్ల చేనేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు,నల్ల విజయ్ కుమార్ అగ్గిపెట్టే లో ఇమిడే శాలువా మరియు చీర ను తాను స్వయంగా నేసి శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి బహుకరించుటకు ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి కి అందజేశారు,ఆలయ అర్చకులు నేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ దంపతులకు ఆశీర్వదించారు,వీరి వెంట ఈఓ సిసి ఎడ్ల శివ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వరద కాలువకు నిధులు కేటాయించాలి..



**జమ్మికుంట, జూలై 30( మన వార్త ప్రతినిధి):**
వరద కాలువ కోసం నిధులు ఇచ్చేలా చొరవ తిసుకోవాలని కౌన్సిలర్ నరేష్ ఇంచార్జి ప్రణవ్ ను కోరారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు ప్రతీ సంవత్సరం వర్షాలకు నీట మునిగి కాలని వాసులకు తీవ్ర నష్టం వాటిల్లితుదని వరద కాలువ కోసం నిధులు కేటాయించి సమస్య పరిష్కారం చేయాలని స్థానిక కౌన్సిలర్ శ్రీపతి నరేష్‌హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ను హైదారాబాద్ లో మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.జమ్మికుంట పట్టణంలోని ఆరో వార్డు లో వరద కాలువకు నిధులు అంచనా విలువ 49 లక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించాలని, జమ్మికుంట ఆరో వార్డులోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద కాలువను ప్రణవ్ బాబు చూసి పర్యటించాలని, మా వార్డు ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, గడ్డం దీక్షిత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాజిక అంశాలపైన అవగాహన కల్పించే కార్యక్రమం



**మల్కాజ్గిరి జిల్లా జూలై 30 మన వార్త** ప్రతినిధి అంతోని:అల్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో "శిక్ష సప్తహ్" కార్యక్రమంలో గత ఏడు రోజులుగా శిక్ష సప్తహ్ జరుగుతున్నాయి. అందులో భాగంగా స్థానిక నాయకులను సామాజిక వ్యక్తులను ఈ శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగస్వాములను చేసి పాఠశాలలోని విద్యార్థులకు సామాజిక అంశాల పైన అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించి కార్యక్రమం అనంతరం బాలుర పాఠశాల విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం తిథి భోజనాలలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్ష సప్తహ్ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి,మెహర్ వల్లి, లక్ష్మణ్, సంగీత, వెంకట్ రాజ్, సంగీత, కృష్ణ పాల్, మురళీమోహన్, మాధవి, రామకృష్ణ. పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతి నిధులుతో స్థానిక సామాజిక వ్యక్తులు చింతల మాణిక్య రెడ్డి. జేఏసీ సురేందర్ రెడ్డి. తూప్రాన్ లక్ష్మణ్, ఆంటోనీ రవి కిరణ్, అజిత్ సాయి, శంకర్, రామ్ సింగ్, ఆనంద్, మేజర్ తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ వాహనాల పాత టైర్లు, బ్యాటరీలు, ఇంజన్‌ఆయిల్, పాత సామగ్రి వేలం..



**వేములవాడ, జూలై 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ తదూర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో తేదీ 07-08-2024 రోజున ఉదయం సమయం 10:00 గంటలకు పోలీస్, వాహనాల, పాతటైర్లు,బ్యాటరీలు,ఇంజన్‌ఆయిల్, స్క్రాప్ లను వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ , ఒక ప్రకటనలో తెలిపారు.వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల కొనుగోలుదారులు ఆధార్ కార్డు, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో సహా హాజరుకావాలన్నారు.వేలంపాటలో పాల్గనే వారు ఇతర వివరాల కోసం ఫోన్ నంబర్స్ ఆర్.ఐ (ఎం టి ఓ):o91 87126 56428 , సంప్రదించాలన్నారు.

## గజ్వేల్ రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



**–రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి – మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్**

**గజ్వేల్ జులై 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ రైతు వేదిక వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు,మాట్లాడుతూ రెండవ విడత 1,50,000 రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా గజ్వేల్ రైతు వేదిక వద్ద రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకోవడం జరిగిందని రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోతారని, ఎన్నికల హామీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని కాంగ్రెస్ పార్టీ చేతల ప్రభుత్వమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, నంగునూరి సత్యనారాయణ, కొండల్ రెడ్డి, రాజు, షరీఫ్, రాజా గౌడ్, జానీ పాషా, గాడి పల్లి శ్రీనివాస్, మోహన్, శేఖర్, గాజుల శ్రీనివాస్, కన్నా యాదవ్, నక్క రేగొండ, సంగుపల్లి మల్లేశం, చంద్రం ,అరుణ్, గుండు లక్ష్మణ్,సత్యం,కృష్ణ, అశోక్ గౌడ్,కాంగ్రెస్ కార్యకర్తలు , రైతులు తదితరులు పాల్గొన్నారు

## బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో షాహిద్ పాషా కు ఘన సన్మానం..



**వేములవాడ, జూలై 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుసాగరం వెంకట్ స్వామి ఆధ్వర్యంలో సాహిద్ పాషా కు వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, వేములవాడ ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సత్కరించడం జరిగింది. సాగరం వెంకట్ స్వామి మాట్లాడుతూ మైనార్టీ సోదరులకు ఎలాంటి సమస్యలున్న స్థానిక ఎమ్మెల్యే చొరవతోని ముస్లిం సోదరులకు అండగా ఉంటారని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గానీ వారి వెంట ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూరగాయల కొమురయ్య ,తూము మధు, నాగులరాము, కనికరం రాకేష్ ,నేరెళ్ల శ్రీధర్, ఖమ్మం గణేష్ ,అంబాటి చందు ,వనపర్తి శంకర్ ,తోటరాజు ,అరుణ్ తేజ చారి, బాబుఖాన్, ప్రకాష్ ,ఫిరోజ్ ఖాన్ ,రాజేశం ,పోతువంతి వెంకన్న ,తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం పంపిణీ




**–లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం**

**–లయన్ బాబురావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు**

**గజ్వేల్ జులై 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ,గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద అన్నదానం, ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి మీద అన్నదానం,గజ్వేల్ అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పలకలు, బలుపాలు అందజేశారు,అనంతరం మహతి విద్యాలయం వద్ద నిరుపేదలకు బియ్యం, పంపిణీ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్,గుడాల రాధాకృష్ణ, పరమేశ్వర చారి, నంగునూరి సత్యనారాయణ, సంజయ్ గుప్త,మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలుస్తున్న బాబురావు నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ దొంతుల సత్యనారాయణ, నాగేందర్,బెలిదే సంతోష్, గంగిశెట్టి భాస్కర్, పొద్దుటూరి శ్రీనివాస్, సామా శ్రీధర్, గుడాల నాగేష్,విశ్వేశ్వర రావు, సాయి మానస రవీందర్,లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి...




**–అపరిచితులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు చెప్పవద్దు.**

**–మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పోలీసుల అవగాహన**

**–హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్**

**హుస్నాబాద్ జులై 30(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**
సైబర్ నేరాల పట్ల అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని అపరిచితులు మరియు ఎవరు తెలియని వారు ఫోన్ చేసినట్లయితే ఎలాంటి వివరాలు వారికి చెప్పొద్దని హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ అన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి యూవ్ టీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా హుస్నాబాద్ సిఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా కమిషనరేట్ జిల్లా సిద్దిపేట ఆదేశానుసారం మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు అనంతరం సోషల్ మీడియా వల్ల జరుగుతున్న నష్టాల గురించి గతంలో జరిగిన నేరాల గురించి వారికి తెలియజేశారు భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 15 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు గురించి మహిళలు గృహించకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహితా మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యలక్ష్మి హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్ పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ శ్రావణ్..



**–హైదరాబాద్ మెట్రో వాటర్ వర్కర్స్ ఎండి.**

**మల్కాజ్గిరి జిల్లా జూలై 30 మన వార్త ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి బిజెపి కార్పోరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు కాలనీ బస్తీలలో మురికి నీరు రోడ్డు మీదకు పొంగుతున్నాయని. వెంటనే వాటికి కొత్త పైప్ లైన్స్ వెయ్యాలని. ముఖ్యంగా గీతా నగర్. భగత్ సింగ్ నగర్.సెంట్ థామస్ స్కూల్.శ్రీకృష్ణ నగర్.ఓల్డ్ నేరేడ్ మెట్.ఓల్డ్ మల్కాజ్గిరి.పనులను చేపట్టాలని. వాటర్ ప్రెషర్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సఫిల్ గూడ సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను వేగవంతం చేయాలని.చెరువులలో కి మురికి నీరు రాకుండా చూడాలని జిహెచ్ఎంసి పరిధిలో చెరువులలో మురికి నీరు చేరడం వలన గుర్రపు డెక్క పెరిగి దోమలు పెరుగుతున్నాయని. మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి చెరువులను కాపాడాలని వరదలు వచ్చినప్పుడు నగరంలో నాలుగైదు రోజులు ప్రజలు రంగు మారిన నీటినే తాగుతున్నారని వాటిని శుద్ధి చేసి ప్రజలకు అందించాలని అన్నారు.

## రవీందర్ బాబును పరామర్శించిన టీపీసీసీ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 30( మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లామైలారం రోడ్డులో జరిగిన యాక్సిడెంట్ లో గాయాల పాలై కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ, బొజ్జలగూడెం వాసి పూసం సత్యనారాయణ కుమారుడు రవీందర్ బాబు ను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పరామర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ లక్ష్మీదేవిమండల అధ్యక్షులు అజ్మీరా మోహన్, లక్ష్మీదేవి మండల ఓబీసీ అధ్యక్షులు బొబ్బిశెట్టి వీరబాబు, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ హర్షణీయం కొండల్ రెడ్డి



**గజ్వేల్ జులై 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)** రెండవ విడత రైతు రుణ మాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ యువ నాయకుడు కొండల్ రెడ్డి మంగళ వారం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ యువ నాయకుడు క్యాసారం కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీ రైతు రుణమాఫీ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతు రుణమాఫీ హర్షించదగ్గ విషయమని, దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని ఏకకాలంలో రుణమాఫీ సాహసం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేశారని, రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అండగా ఉంటారని రైతు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయభేరి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు



**– 23 అడుగుల విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 31, (మనవార్త)**

ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. స్టేడియంలో 23 అడుగుల రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు మంగళవారం మాజీ ఏంపి వి.హనుమంత్ రావు,రాష్ట్ర క్రీడా ప్రాధీకార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఆగస్టు 20న ప్రియాంక గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్,శంబుల్లా శ్రీకాంత్ గౌడ్,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, యూసుఫ్,సుర్వి మురళిగౌడ్, ఛేన్రెడ్డి రఘుపతి రెడ్డి,అది అవినాష్,లింగంపల్లి రామకృష్ణ, రఫీక్, గణేష్ నాయక్, కంది శ్రవణ్ రెడ్డి,ఆకారపు అరుణ్, లూకాస్,జలీల్ పాశ,బొట్టు రాజేష్,భాస్కర్ గంగపుత్ర పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ..



**జమ్మికుంట, జూలై 30( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. పాఠశాలల విద్య డైరెక్టర్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో అతిథి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ముక్క రాజేశ్వరి డాక్టర్ సురంజన్ లు హాజరై సుమారు 300 మంది విద్యార్థులకు అల్పాహారంగా అరటిపండ్లు,స్విట్స్ , పాపడాలు పంపిణి చేశారు.వారికి పాఠశాల ఉపాధ్యాయులు సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆకుల సదానందం,ఉపాధ్యాయులు సంతోష్,శ్రీనివాస్, స్వామి,సదానందం,చంద్రలేఖ,లక్ష్మి,పద్మ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ శివారెడ్డిగూడలో భారీ అక్రమ నిర్మాణం



**– అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, స్థానిక కౌన్సిలర్.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 31, (మనవార్త)**

ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా, న్యాయస్థానాలు ఎన్నిసార్లు హెచ్చరించినా అధికారులు మారరు అక్రమ నిర్మాణాలు ఆగవు అని మరోసారి రుజువయింది.వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలంలోని నాలుగవ వార్డు శివారెడ్డిగూడ మారుతి నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతుంది. ఈ అక్రమ నిర్మాణానికి స్వయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు అలాగే స్థానిక కౌన్సిలర్ సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ అనుమతులు జి ప్లస్ టు గా ఉంటే కట్టడాలు మాత్రం నాలుగు ఐదు అంతస్తులుగా నిర్మాణం చేపడుతున్నారు. సదరు నిర్మాణదారుడు అధికారులకు భారీగానే ముడుపులు చెల్లించాడని, అందుకే ఈ అక్రమ నిర్మాణం వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి చర్యలు చేపట్టాల్సిన అధికారులే ఇలా అక్రమ నిర్మాణాల వద్ద భారీగా మామూల్లు తీసుకుని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల మీద ఇన్ని ఆరోపణలు వస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ సదరు నిర్మాణదారుడికి నామమాత్రపు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. సదరు నిర్మాణదారుడు అధికారులు ఇచ్చిన నోటీసులను కూడా లెక్కచేయకుండా తన పని తాను చేస్తున్న అతనిపై చర్యలు తీసుకోవాలని, ఇకనైనా అధికారులు కార్పొరేషన్ ఆదాయానికి సహకరిస్తూ అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా వాటిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానిక ప్రజలు.

## రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా నాయకత్వంలో చలో ఢిల్లీ కి పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై30 మనవార్త ప్రతినిధి**

లిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కూలి లైన్ లో మాదిగ జే.ఏ.సి.ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే యస్.సి. వర్గీకరణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు అయ్యిన కేంద్ర బి.జే.పి.ప్రభుత్వం యస్.సి.వర్గీకరణ చేయకుండా మాదిగలకు మోసం చేసిందని మండిపడ్డారు. లక్షలమంది మాదిగల సభలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలుగొని,యస్.సి.వర్గీకరణ కు చేసే బాధ్యత తీసుకుంటానని,యస్.సి. వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించే భాధ్యత తీసుకుంటానని హామి ఇచ్చి,మరో మారు అధికారంలోకి వచ్చి, మూడవ సారి మాదిగల ఓట్లతో దేశ ప్రధాని అయ్యిననరేంద్ర మోడీ జీ ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే యస్.సి.వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసినారు. అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12% రిజర్వేషన్ సాధన కోసం మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు, యస్.సి.కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి.రవి ఆనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిన చరిత్ర మనందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. డా.పిడమర్తి.రవి నాయకత్వంలో యస్.సి. వర్గీకరణ చట్టబద్ధత కోసం,మాదిగలకు 12% రిజర్వేషన్ సాధన కోసం ఆగస్టు 8,9 తేదీలలో ఛలో ఢిల్లీ కార్యక్రమంలో తెలంగాణ భవన్ డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర మరియు జంతర్ మంతర్ దగ్గర నిరసన కార్యక్రమాలు ఉన్నాయని తెలిపినారు. మద్దతుగా మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,కార్యకర్తలు, మేధావులు,శ్రేయోభిలాషులు ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి.నాయకులు బిరియా.భీమ్ రామ్, కలకొల.శ్రీనివాస్, ఉలవులపుడి. లక్ష్మీనారాయణ,కర్లకంటి.జాని, కేసుపాక.సురేష్, సారయ్య,గణేష్,రాజేష్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారులి

## నివేశన స్థలాల నుండి డంపింగ్ యార్డ్ తొలగించాలి..



**జమ్మికుంట, జూలై 30 ( మన వార్త ప్రతినిధి):** నిరుపేదల నివేషణ స్థలంలో డంపింగ్ యార్డ్ తొలగించాలని కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించిన బాధితులు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ సమీపంలో సర్వే నంబర్ 275, 76, 77, 78 లో 2006 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు నివేషణ స్థలం మంజూరు చేసి పట్టాలు ఇచ్చింది. ఈ స్థలాలలో కొంతమంది ఆర్థిక స్తోమత కలిగిన వారు నిర్మాణాలు చేపట్టారు. స్తోమత లేని వారు జమ్మికుంటలో కిరాయిలలో జీవనం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డంపింగ్ యార్డ నిర్మాణంలో భాగంగా నిరుపేదలకు పంపిణీ చేసిన నివేషణ స్థలాలను ఆక్రమించి ఆ స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్తను పారబోస్తున్నారు.డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలి, మా నివేషణ స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలి బాధితులు కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.బాధితులు మాట్లాడుతూఅప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఎవరూ పట్టించుకోకపోగా, చీదరింపులకు గురయ్యామని తెలిపారు. వెంటనే డంపింగ్ యార్డు ను వేరే చోట ఏర్పాటు చేసుకోవాలని కోరారు. లేని యెడల ఆందోళన చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాగిశెట్టి వెంకటేశ్వర్లు, చిట్టి పెద్దలు, ఎస్ సమయ, శంకర్, అనిల్, గూడపు రమా, రాజలక్ష్మి, కనకం సరోజన, మల్లీశ్వరి, చిట్యాల విజయలక్ష్మి, ఇల్లందుల శారద తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



**–దీక్షా ధర్నా జంతర్ మంతర్ లో మాదిగలు తరలి రావాలి**

**–టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బొడ్డు లచ్చయ్య**

**వేములవాడ జులై 30 ( మన వార్త ప్రతినిధి )**


ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర టిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ పిలుపుమేరకు ఆగస్టు 6,7వ తేదిన చలో ఢిల్లీ జంతర్ మంతర్ జరిగే మహా ధర్నాకు మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని టిఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొడ్డు లచ్చయ్య పిలుపునిచ్చారు, మంగళవారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులతో తిప్పాపూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొడ్డు లచ్చయ్య మాట్లాడుతూ వర్గీకరణకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ప్రభుత్వాలు వర్గీకరణ పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయాని రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆగస్టు 6, 7వ తేదీన మహాధర్నా జరుగుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆనాడు సుష్మా స్వరాజ్ హైదరాబాద్ నడిబొడ్డున బహిరంగ సభలో 100 రోజులో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారు,పది సంవత్సరాలు గడిచిన నెరవేర్చలేదని మండిపడ్డారు, ఎన్నికల ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల సభను ఏర్పాటు చేసి ఎంతో ఆశతో ఎదురు చూసిన అందరిని నిరాశపరిచి, కమిటీ వేస్తామని నేటికీ వర్గీకరణ పట్ల ఊసే లేదన్నారు, మాదిగ ఉప కులాలకు మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ రానున్న పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక కౌన్సిలర్ జోగిని శంకర్, మాజీ వార్డ్ సభ్యులు రిక్షా రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుంకపాక శ్రీనివాస్, ఎల శ్రీనివాస్, గుడిసె దేవయ్య, సుంకపాక తిరుపతి, సుంకపాక దేవరాజ్, మిడిదొడ్డి గంగరాజు, కొల్లూరి రాజు, అబ్బాస్ సుంకపాక ప్రశాంత్, యూత్ సభ్యులు కళ్లేపల్లి జగన్ బొడ్డు అభిషేక్, మెరుగు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇస్మార్ట్ శంకర్ టీంలో టెన్షన్



పూజగన్నాథ్, రామ్‌ల క్రేజీ కాంబినేషన్లో తెరకెక్కుతున్న చిత్రం.. డబుల్ ఇస్మార్ట్. నాలుగేళ్ల కిందట బ్లాక్‌బస్టర్ అయిన 'ఇస్మార్ట్ శంకర్'కు ఇది సీక్వెల్ అన్న సంగతి తెలిసిందే.మామూలుగా ఒక హిట్ మూవీ సీక్వెల్ వస్తుంటే.. మంచి బజ్ క్రియేట్ అవుతుంది. బిజినెస్‌కు ఢోకా ఉండదు. సక్సెస్ మీద కూడా టీం ధీమాగా ఉంటుంది. అలాగే థియేటర్ల సమస్యలు కూడా ఉండవు. కానీ 'డబుల్ ఇస్మార్ట్' విషయంలో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి.పూరి చివరి సినిమా 'లైగర్' డిజాస్టర్ కావడం ఆయన మీద విపరీతమైన ప్రెజర్ పెంచింది. ఆ సినిమా నష్టాలను సెటిల్ చేయాల్సిన స్థితిలో పూరి 'డబుల్ ఇస్మార్ట్'ను మొదలుపెట్టారు. దీంతో కచ్చితంగా ఈ సినిమాను హిట్ చేసి తీరాలి. కానీ రిలీజ్ దగ్గర పడేకొద్దీ ఈ సినిమాను సమస్యలు చుట్టుముడుతున్నాయి.ముందేమో ఆగస్టు 15 లాంటి క్రేజీ డేట్ దక్కిందని సంబరపడ్డారు. ఆ సీజన్లో రిలీజయ్యే పెద్ద సినిమా ఇదొకటే అనుకున్నారు. కానీ తమిళ అనువాద చిత్రం 'తంగలాన్' పోటీకి వచ్చింది. అయినా పర్లేదనుకున్నారు. కానీ ఈ మధ్యే 'మిస్టర్ బచ్చన్' కూడా రేసులోకి వచ్చింది. రవితేజ సినిమా అంటే ప్రేక్షకుల ఫస్ట్ ఛాయిస్ అదే అవుతుంది. 'తంగలాన్' కొత్తదనం కోరుకునే ప్రేక్షకుల దృష్టిని బాగానే ఆకర్షిస్తోంది. మరోవైపు 'ఆయ్' అనే చిన్న సినిమా కూడా పోటీలో ఉంది.దాని కంటెంట్ మీద నిర్మాతలు ఎంతో ధీమాగా ఉన్నారు. కాబట్టి పోటీ పెద్ద సమస్యే. మరోవైపు 'మార్ ముంత చోడ్ చింత' పాటకు సంబంధించిన వివాదం వల్ల కొందరేమో 'డబుల్ ఇస్మార్ట్'ను బహిష్కరిస్తామంటున్నారు.ఈ సమస్య చాలదన్నట్లు 'లైగర్' నష్టాల సెటిల్మెంట్ జరక్కపోవడం, ఈ విషయంలో నిర్మాతల మండలి పూరికి అనుకూలంగా వ్యవహరిస్తుండడంతో ఎగ్జిబిటర్లు ఈ చిత్రాన్ని ప్రదర్శించకూడదని అనధికారికంగా నిర్ణయం తీసుకున్నట్లు తాజాగా వార్తలొస్తున్నాయి. ఇదే నిజమైతే 'డబుల్ ఇస్మార్ట్'కు పెద్ద సమస్య వచ్చినట్లే. ఇన్ని తలనొప్పుల మధ్య సినిమా రిలీజై ఎలాంటి టాక్ తెచ్చుకుంటుందో, అంతిమంగా ఎలాంటి ఫలితం అందుకుంటుందో అన్న టెన్షన్ నెలకొంది.

# షూటింగ్లో జోరు పెంచిన నందమూరి కళ్యాణ్‌రామ్



నందమూరి కళ్యాణ్‌రామ్ ఇప్పటికి హీరోగా 20 సినిమాలు పూర్తి చేశారు. ఆయన 21వ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. 8కోట్ల ఖర్చుతో కళ్యాణ్‌రామ్ కెరీర్లోనే అత్యంతభారీగా ఈ సినిమా ట్క్లైమాక్స్‌ని మేకర్స్ పూర్తి చేశారు. కేవలం క్లైమాక్స్‌కి 8కోట్లు ఖర్చు చేయడం కళ్యాణ్‌రామ్ కెరీర్‌లో ప్రథమం. హైదరాబాద్ శివార్లలో.. బ్రహ్మకడలి మ్యాసీవ్‌గా డిజైన్ చేసిన భారీ సెట్‌లో, యాక్షన్ కొరియోగ్రాఫర్ రామకృష్ణ పర్యవేక్షణలో ఈ ట్క్లైమాక్స్‌ని చిత్రీకరించారు.ప్రముఖ తారాగణంతోపాటు వెయ్యిమంది జూనియర్ ఆర్టిస్టులు కూడా ఈ ట్క్లైమాక్స్ సీక్వెన్స్‌లో పాల్గొనడం విశేషం. సినిమాకే ఈ ట్క్లైమాక్స్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్ల విరామం తర్వాత విజయశాంతి ఇందులో ఐపీఎస్ అధికారిగా కమాండింగ్ కేరక్టర్ చేస్తుండటం మరో విశేషం. సోహైల్‌ఖాన్, సాయిమంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, సమర్పణ: ముప్పా వెంకయ్య, నిర్మాణం: అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్.

# వైశ్యకమ్యూనిటీ అధ్వర్యంలో అమ్మవారికి మహాకాళి లలిత పారాయణం




**వేములవాడ జూలై 30 ( మన వార్తా ప్రతినిధి )** ఆషాఢ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో మంగళవారం వైశ్యకమ్యూనిటి అధ్వర్యంలో మహిళలు అమ్మవారికి మహాకాళి లలిత పారాయణం, మణిద్వీప వర్ణన పాటించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి పాటలతో అలరించారు.సాక్ష్యాత్తు ఆ జగత్ జనని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీర్వాదాలు ప్రజలందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు.అమ్మవారి పారాయణం పూర్వజన్మ సుకృతమని మహిళలు కొనియాడారు.మహాకాళి పారాయణంతో ఆలయ ప్రాంగణమంతా భక్తి పారవశ్యంతో పులకించిపోయింది.అనంతరం అమ్మవారికి మహిళలు మంగళహారతి సమర్పించి నిండు మనసుతో మహాకాళిని స్మరించుకున్నారు.అమ్మవారి కోసం ఇష్టంగా చేసిన నైవేద్యాలు,తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైశ్య కమ్యూనిటీ మహిళలు నేరెళ్ల పద్మావతి,దువ్వ ఉమారాణి,పద్మ,తమ్మిశెట్టి,సుజాత,గంప మంజుల,సులోచన,రమాదేవి,వసంత,సునంద,స్వప్న,పద్మ,భవాని,పుష్పలత,విజయ,స్వరూప,లక్ష్మి,దీపిక లక్ష్మి లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరులో షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలు




**– ఎంపికైన తెలంగాణ విద్యార్థులకు అభినందనలు.**

**హైద్రాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 31, (మనవార్త)** బెంగళూరులో ఆగస్టు 4న జరిగే 10వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి జీవిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు19 మంది పోటీలకు ఎంపికయ్యారు.వారిలో 12 మంది బాలికలు,7 మంది బాలురు ఉన్నారు. దీనిలో బ్లాక్ బెల్ట్ విభాగంలో అండర్ 19 సీనియర్ బాలికల విభాగంలో అమృతరెడ్డి, అండర్18 బాలికల విభాగంలో షైనీ, యోగిని,అండర్ 16 బాలికల విభాగంలో గణ సంతోషినిరెడ్డి, నిధివర్మ ,12 సంవత్సరాల విభాగంలో అనగా బ్రౌన్ బెల్ట్ విభాగంలో గౌతమి, విశ్వజ్ఞ, లోక్యశ్రీ,కలర్ బెల్ట్ విభాగంలో మిధునసాయి,యశస్వి, దుహిత, బాలుర విభాగంలో అండర్ 14 ఇయర్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో అవిఘ్న వెంకటరెడ్డి, కలర్ బెల్ట్ విభాగంలో భార్గవ సాయి, పృథ్వీరాజ్,సహర్ష్ కంచర్ల లక్ష్మీ నరసింహ, ఓమర్, లక్షిత్ లు ఎంపిక అయినట్లు జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్.గోపాల్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.సెంట్రల్ జోన్ అడిషనల్ డీసీపీ బీ.ఆనంద్ ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.దేశానికి విద్యార్థులే వెన్నెముక విద్యార్థులు ఆటపాటల్లో ప్రావీణ్యం పొందుతే వారి బాల్యం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని పిల్లలకు చదువులతో పాటు ఆటలు కూడా ఎంతో అవసరమని,నేటి బాలలే రేపటి పౌరులని నేటి రోజులలో బాలికలకు ఆత్మరక్షణ విద్యలో ఎంత అవసరమని అన్నారు. మొన్న బెంగళూరులో జరిగిన సంఘటనలు దేశంలో రాకూడదని మహిళలు, బాలికలు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం ఎంతో మంచిదని మన తెలంగాణ రాష్ట్రానికి పథకాలు సాధించి రాష్ట్ర గౌరవాన్ని నిలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ ఇన్స్పెక్టర్ జి.కిషన్ ఎంపికైన బాల బాలికల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు




**–సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్...**

**జమ్మికుంట, జులై 30( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ,కార్మిక నాయకులను ముందస్తు గా జమ్మికుంట పోలీస్ లు అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించారు.ఈసందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్ అందరిని సహాయ కార్యదర్శిగా నియమించాలి, కార్మికులందరినీ, పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ ,ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్ చేశారు.కార్మికులు సమస్యల సాధనకై, ఇందిరా పార్కు వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం తరలి వెళ్తున్న సందర్భంలో, ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం, వల్ల సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేప్పినట్లు వాటిని పరిష్కారం చేయాలని గత ఆరు నెలలుగా పంచాయతీరాజ్ మంత్రి అయిన సీతక్క కమిషనర్ ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో గత్యంత పరిస్థితులలో రాష్ట్ర యూనియన్ పోరాటానికి పిలుపునిచ్చిందని చెప్పారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయనట్లయితే మరో, సమ్మె ,పోరాటానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపి యూనియన్ మండల ఉపాధ్యక్షులు మ్యాక మల్లరాము , కారో బార్ మండల అధ్యక్షులు రాచాపల్లి స్వామి ,నాయకులు అంబాల సదానందం ,అప్పల ప్రవీణ్, లద్దునూరి కుమార్, గరిగంటి రవి, జైపాల్, పురుషోత్తం, అశోక్ ,రమేష్, రవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంకపై భారత్ సూపర్ విక్టరీ



ఒక్కోసారి క్రికెట్ మ్యాచ్‌లు అద్భుతంగా జరుగుతుంటాయి. ఇది కదా మ్యాచ్ అంటే అన్నట్టు సాగుతాయి. పల్లెకెలెలో జరిగిన శ్రీలంక, ఇండియా మూడో టీ 20 మ్యాచ్ కూడా ఇలాగ అయింది.నరాలు తెగే ఉత్కంఠత మధ్యన భారత కుర్రాళ్లు మరుపు రాని ప్రదర్శన చేశారు. ఓడిపోతున్న మ్యాచ్‌ను తమ వైపు తిప్పుకొని సూపర్ విజయాన్ని సాధించిపెట్టారు. శ్రీలంక గెల్చుంది అనుకున్న మ్యాచ్‌లో వారిని గెలుపు తీరాలకు చేరకుండా కట్టడి చేశారు. చివర్లో జరిగిన సూపర్ ఓవర్‌లో అదరగొట్టడంతో టీమ్ ఇండియా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.పల్లెకెలెలో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టాప్ ఓడిన భారత జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్(39), రియాన్ పరాగ్ (26), వాషింగ్టన్ సుందర్ (25)లు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దాని తర్వాత వరుసగా వికెట్లు కోల్పోవడంతో లంకకు చిన్న లక్ష్యాన్ని ఇవ్వగలిగారు భారత బ్యాటర్లు. భారత్ 48 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. గిల్, పరాగ్, వాషింగ్న్ సుందర్‌లు కాస్త ఆడారు కాబట్టి ఆ మాత్రం స్కోరు అయినా సాధించగలగారు. శ్రీలంక బౌలర్లలో తీక్షణ 3, హసరంగా 2, విక్రమసింఘే, మెండిస్, ఫెర్నాండో ఒక్కో వికెట్ తీశారు.రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన లంక 20 ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి భారత్ స్కోర్‌ను సమం చేసింది. 19 ఓవర్లో రింకూ సింగ్ కుశాల్ పెరీరాతో మరో వికెట్ తీసి మూడు పరుగులే ఇచ్చాడు. దీంతో ఇరుజట్లలోనూ ఉత్కంఠ తారస్థాయికి చేరింది. చివరి ఓవర్ వేసిన కెప్టెన్ సూర్యకుమార్ తొలి మూడు బంతుల్లో పరుగులు ఇవ్వకుండా రెండు వికెట్లు తీశాడు. ఇక లంక లక్ష్యం 3 బంతుల్లో ఆరు పరుగులుగా మారింది. ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. చివరి ఓవర్‌లో నాలుగో బంతికి సింగల్ రాగా, ఐదు, ఆరు బంతులకు రెండు పరుగుల చొప్పున వచ్చాయి. దీంతో స్కోర్ సమం అయి మ్యాచ్ టై గా మారింది. దీంతో సూపర్ ఓవర్ పెట్టారు. సూప్ ఓవర్‌లో శ్రీలంక 3 పరుగులు చేసింది. దానిని భారత బ్యాటర్లు ఒక్క బంతిలోనే ఛేదించి విజయాన్ని సొంతం చేసుకున్నారు. భారత బౌలర్లలో రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, రింకు సింగ్, సూర్యకుమార్ యాదవ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.